18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 6 ఫిబ్రవరి 2025 | పేజీలు 9

# అగ్రి గోల్డ్ భూముల్లో జామాయల్ చెట్లు నరికివేత

## లారీలు స్వాధీనం... కేసు నమోదు

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని ఎగువరాజుపాళెం గ్రామంలోని అగ్రి గోల్డ్ భూముల్లో అక్రమంగా చెట్లు నరికి తరలిస్తున్న లారీలను చిల్లకూరు పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. బుధవారం స్థానికుల



సమాచారంతో దాడులు చేసిన పోలీసులు అక్రమంగా నరికి లారీలో లోడ్ చేసిన కర్రతో పాటు ఒక లారీని మరో రెండు ఖాళీ లారీలను స్వాధీనం చేసుకున్నారు. గత ప్రభుత్వం డిపాజిటర్లను మోసం చేసిన అగ్రి గోల్డ్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ భూముల్లోని జామాయల్ చెట్లను ఇతర ఆస్తులు సిఐడి ఆధీనం (పర్యవేక్షణ)లో ఉన్నాయి. అయితే దీనిపై కన్నేసిన కొందరు అక్రమార్కులు రెవెన్యూ సిబ్బంది సహకారంతో అక్రమంగా నరికేందుకు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. రెవెన్యూ సహకారంతోనే ఈ వ్యవహారం నడిపినట్లు తెలుస్తోంది. బుధవారం ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కూలీలను పెట్టి నరికిన అక్రమార్కులు పోలీసులు సమాచారం అందుకుని అక్కడకు వచ్చేలోగానే రెండు లారీలను అక్కడ నుంచి

మిగతా 2లో

# ఓ యువతా...
# మత్తు నుంచి మేలుకో



> మత్తు పదార్థాల సేవనం ముప్పు తెస్తుందని ప్రభుత్వ ప్రకటనల్లో పేర్కొంటూ ఉంటారు. కోట్లు ఖర్చు చేసి ప్రకటనలు గుప్పిస్తుంటారు. గుట్కా, ఖైనీ, సిగరెట్ , తంబాకు వినియోగం తగదం టూ వాటిలో పేర్కొంటూ ఉంటారు. అయితే ఇదేమీ సత్ఫలితాలు ఇస్తున్నట్లు కనిపించదు. ఎక్కడ చూసినా వాటి వినియోగం యథేచ్ఛగా జరిగిపోతుంది. సినిమా ప్రదర్శనల ముందు. టీవీల్లో మత్తు పదార్థాలు సేవిస్తూ ప్రముఖ హీరోల ప్రకటనలు వచ్చి పోతుంటాయి. అయిన ఆ స్ఫూర్తితో యువత మత్తు పదార్థాల వినియోగం వైపు ఆకర్షితులు అవుతూనే ఉన్నారు.

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో అధిక సంఖ్యలో ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలు ఎక్కువగానే ఉన్నాయి. మరీ తిరుపతి పట్టణంలో మత్తు పదార్థాల విక్రయంపై ఎలాంటి ఆంక్షలు లేకపోవడం వల్ల వాటి విక్రయం యథేచ్ఛగా జరిగిపోతోంది. కిళ్లీ బడ్డీలు మొదలుకొని, చిన్నచిన్న కిరాణా దుకాణాల్లో సైతం ఖైనీ, గుబ్బాలు గుట్కాలు దొరుకుతున్నాయి. దక్షిణాది జిల్లాలోని పలు ప్రాంతాల్లో వీటి అమ్మకాలు జోరుగానే సాగుతున్నాయి. వృద్ధుల నుంచి యువత వరకు అందరు వీటిని పెద్ద ఎత్తున వినియోగిస్తూ మృత్యువాత పడుతున్నారు.



అల్లరి మూకుల ఆగడాలకు అడ్డే లేకుండా పోతుంది దీనికి తోడు తిరుపతిలో ఎప్పుడు గొడవలు జరుగుతున్నాయి. రాజకీయ నాయకులు గుండాగిరి వేషాలు చేస్తునే ఉన్నారు. అధికార యంత్రాంగానికి తెలిసిన ఏమి చెయ్యలేని పరిస్తితి నెలకొంటుంది. లోలోపల లక్షల్లో వ్యాపారాలు సాగుతున్నా బయటికి పొక్కకుండా చూసుకుంటున్నారు. మాదకద్రవ్యాల్ని అమ్ముకునే హక్కు ఎవరికీ ఇవ్వక పోయినా తెర చాటున్న మొత్తం యువతను బానిసలను చేస్తూ మత్తు పదార్థాలు వాడని వారు కూడా అలవాటు లేకపోయినా దీనికి బానిసైన యువత బాగున్న పిల్లలకు కూడా నేర్పించి వాళ్ళ జీవితాన్ని చెడిపేస్తున్నారు.

**దాడులు లేకపోవడంతో...**

గతంలో గుట్కాలపై దాడులు జరగడంతో వ్యాపారులు భయపడి అమ్మకాలకు వెనకడుగు వేసేవారు. అయితే కొన్ని రోజులుగా దాడులు లేక పోవడంతో మత్తు పదార్థాలు ఎక్కడ పడితే అక్కడ లభ్యమవుతున్నాయి.

**నచ్చినట్లు రేట్లు..** గతంలో గుట్కా ప్యాకెట్ రూ.24 విక్రయించేవారు. నిషేధం తర్వాత దాని ధర ఊహించనంతగా పెరిగిపోయింది. కొన్నిచోట్ల రూ.108, కొన్నిచోట్ల అంత కంటే ఎక్కువకు కూడా విక్రయిస్తున్నారు. ఖైనీ ధరలు మాత్రం బ్రాండ్‌కు ఒక్కోలా ఉన్నాయి. అవి కూడా ఎలా లేదన్నా రూ.30 నుంచి రూ.40 వరకు విక్రయిస్తున్నారు.

**సరఫరా ఇలా...** గుట్కా, ఖైనీ వంటి మత్తు పదార్థాలు పెద్ద ఎత్తున హెూల్ వ్యాపారుల నుంచి చిన్నచిన్న వ్యాపారులు కొనుగోలు చేస్తుంటారు. వాటిని ద్విచక్ర వాహనాలపై బ్యాగుల్లో పెట్టుకుని కిరాణా షాపులు, బడ్డీలకు విక్ర యిస్తుంటారు. డిమాండ్ ను బట్టి వాటి ధరలు ఉంటాయి. కొన్ని షాపుల్లో ఒక ధర. మరికొన్ని షాపుల్లో మరో ధరతో వీటిని విక్రయిస్తున్నారు.

**గుట్కాతో నోటి క్యాన్సర్...** గుట్కా తింటే నోటి, గొంకు క్యాన్సర్ వస్తుందని జీర్ణ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. పళ్లు గార పట్టడంతో పాటు నాలుక రుచి పోతుంది.

**పోలీసు యంత్రాంగం...** ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో పోలీస్ శాఖ వారు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీచేస్తున్న ఏదో ఒక ప్రాంతంలో గంజాయి కేజీల్లో, వందల కేజీల్లో దొరుకుతూనే ఉంది. పోలీసు అధికారులు ఉన్నత స్థాయి అధికారులు సమగ్రమైన చర్యలు తీసుకున్నప్పటికీ

మిగతా 2లో

# బెల్టు తీసేదెవరు ?



- పాలకుల ఒత్తిళ్లతో ఎక్సైజ్‌కు సంకెళ్లు
- ప్రతి ఊరిలో ఐదు బెల్ట్ షాపులు
- షాపుకు రూ.10వేలు సిండికేట్ డిపాజిట్
- మందుబాబులకు ప్రతి బాటిల్‌పై అదనపు భారం
- స్టేషన్‌కే సెబ్ పరిమితమంటూ విమర్శలు
- నిజాయితీ అధికారులకు బడా నేతలు హెచ్చరికలు
- ఇది సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లో పరిస్థితి

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** అది తప్పు ముమ్మాటికి ఓ పెద్ద తప్పు. ఒకవైపు కూటమి ప్రభుత్వం మందుబాబులకు అనుకూలంగా అన్నిరకాల బ్రాండ్లను బహిరంగ మార్కెట్లో ఉంచుతుంది. అది కూడా ఎమ్మార్పీ

మిగతా 8లో

# ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

- నియోజకవర్గంలో ఎమ్మెల్యే, కలెక్టర్ సుడిగాలి పర్యటన
- పిచ్చాటూరు, పాలమంగళంలలో సీసీ రోడ్లు ప్రారంభం
- పిచ్చాటూరు అరణియార్‌లో 14 లక్షల చేప పిల్లలు విడుదల
- నాగలాపురం మండలంలో దుస్థితిలో ఉన్న రోడ్లు, వంతెనలు పరిశీలన

**పుత్తూరు (పిచ్చాటూరు), మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే కోనేటిఆదిమూలం, కలెక్టర్ వెంకటేశ్వర్లు సత్యవేడు నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం మధ్యాహ్నం 12.00 గంటలకు నియోజకవర్గ పర్యటనలో భాగంగావిచ్చేసిన కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నారాయణవనం బైపాస్ వద్ద ఘనంగా స్వాగతిం పలికారు. అక్కడ నుండి వారు పాలమంగళంకు చేరుకొని జడ్పీ హైస్కూల్‌కు నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఎస్టీ కాలనీ నుండి ఎస్సీ సంక్షేమహాస్టల్ వరకు సిమెంటు

మిగతా 2లో



## కూలీలకు అడిగిన చోట పనులు కల్పించాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** కూలీలు అడిగిన చోట ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జాబ్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలన్నారు. అలాగే జాబ్ కార్డులు లేని వారికి నూతన జాబ్ కార్డులను మంజూరు చేయాలన్నారు. జాబ్ కార్డులలో కూలీలను యాడింగ్ కూడా చేసుకోవచ్చన్నారు. కూలీలు చేస్తున్న పనులకు వారం వారం బిల్లులు చేయాలన్నారు. ఎక్కువగా రైతులకు ఉపయోగ పడే పనులను మంజూరు చేయాలన్నారు. పండ్ల తోటల పెంపకానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కూలీలు, రైతులు కూడా ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధిలో ఎక్కడైనా అవకతవకలు జరిగితే సిబ్బందిపై వేటు తప్పదని అన్నారు. ఈ సమావేశంలో ఏపీవో బాల మురళి, ఈసీ కృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్లు మురళి, మల్లికార్జున పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ యువ నాయుకుడు అందరి మన్నన్నలు పొంది వైయస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యుల్లో ఒకరు దివంగత నేత దబ్బల రాజా రెడ్డి తనయుడు దబ్బల శ్రీమంత్ రెడ్డి, జన్మదిన వేడుకలు బుదవారం ఆయన ఇంటి వద్ద నాయుకులు, అభిమానుల నడుమ కోలాహలంగా సంబరాలు చేసుకున్నారు. అనంతరం జన్మదిన కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. మాజీ పట్టణ వైసిపి, అధ్యక్షులు కళత్తూరు శేఖర్ రెడ్డితో పాటు మున్సిపాలిటి కేన్సిలర్లు, సిబ్బంది, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల వల సురేష్, సురేష్ రెడ్డి, శ్రీదర్, శ్రీరామ మూర్తి, రఘు, వైయస్ ప్రసిడెంట్ చిన్ని, జనతాపార్టీ నాయుకులు ఆదినారాయణ రెడ్డి, దేశం పార్టీ నాయుకులు పెరుమాళ్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంబీఏ రెండవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల చేయాలి

**జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎంబీఏ రెండవ సెమిస్టర్ ఫలితాలను వెంటనే విడుదల చేయాలని జై భారత్ నేషనల్ పార్టీ రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షుడు భార్గవ్ సాయి డిమాండ్ చేశారు.బుధవారం ఈ మేరకు యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఆచార్య అప్పారావును విద్యార్థి విభాగం నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం భార్గవ్ సాయి మాట్లాడుతూ రెండవ సెమిస్టర్ పరీక్షలు రాసి దాదాపుగా ఆరు నెలలు కావస్తున్న ఇంకా ఫలితాలు రాలేదని ఈ విషయాన్ని వైస్ ఛాన్సెలర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణం స్పందించి ఎగ్జామ్ కంట్రోల్లర్ తో మాట్లాడి వెంటనే సమస్య పారిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జి అబ్బాస్,నాయకులు కళ్యాణ్, సాయికృష్ణ పాల్గొన్నారు.



## సీపీఎం నిరసన

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలో సీపీఎం నిరసన కార్యక్రమం జరిగింది. బడ్జెట్ పత్రికలను కాల్చి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కరీముల్లా మాట్లాడుతూ ఏపీకి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించడంలో అన్యాయం చేసిందని. గతంలో ప్రకటించిన ఉత్తరాంధ్ర రాయలసీమ అభివృద్ధికి నిధులు గూర్చి ప్రస్తావనలేదని. కొత్తగా లేబర్ కార్డుని తీసుకురావడం వల్ల పనిగంటలు పెంచాలని దురాలోచనతో ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రంగయ్య. కెవిపిఎస్ నాయకులు వెంకటేశ్వరరావు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఓ యువతా... మత్తు నుంచి మేలుకో

(మొదటిపేజీ తరువాయి)

ఈ మాదక ద్రవ్యాల రవాణా మాత్రం ఏ మాత్రం నిలువురించలేకపోతున్నారు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసిన హెచ్చరికలను కూడా లెక్కచేయక పోలీసు వారి మాటలను తుంగలో తొక్కుతున్నారు.

**యువతలో అవగాహన మార్పు రావాలంటే...** పోలీసు శాఖ వారు తగునైన హెచ్చరికలు జారీ చేస్తూ దీనిపైన ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఇంటర్మీడియట్ స్థాయి నుంచి ప్రతి కళాశాల, విశ్వవిద్యాలయాల్లో, హాస్టల్స్‌లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ ఈ మారకద్రవ్యాల వల్ల మీజీవితాలు నాశనం అవుతాయని తెలియపరస్తూ పల్లె నుంచి పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కనపడేలాగా వాల్ పోస్టర్లు వేయించి పెద్ద ఎత్తున పదే పదే




యువతకు గుర్తుండేలా పలు చర్యలు తీసుకోవాలని ప్రజల అభిప్రాయపడుతున్నారు.

## అగ్రి గోల్డ్ భూముల్లో జామాయల్ చెట్లు నరికివేత

(మొదటిపేజీ తరువాయి)

తరలించినట్లు తెలుస్తోంది. ఈ గ్రామం నుంచి రోడ్డు ఎక్కిన తర్వాత ఉన్న సిసి కెమెరాలను పరిశీలించినా ఈ లారీల విషయం వెలుగు చూస్తుంది. ఇక్కడ నుంచి ఆ లారీలు శ్రీకాళహస్తి వద్ద ఉన్న పరిశ్రమకు తరలించినట్లు సమాచారం. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేయాలల్సిన అవసరం ఉంది. దీనిపై పెద్ద ఎత్తున లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎవరు నరికిస్తున్నది స్థానికులు సమాచారం ఇస్తున్నా వాహనదారులు పట్టుబడినా కేసులు నమోదులో మీన మేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పట్టుబడిన వామనదారులను విచారిస్తే ఎవరు రమ్మని చెప్పారో తెలిసే అవకాశం ఉన్నా పట్టించుకోలేదని తెలిసింది. దీనిపై తహసిల్దార్ శ్రీనివాసరావును వివరణకోరగా స్థానికుల సమాచారంతో విఆర్ఓ సుబ్రహ్మణ్యం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్లతో భూములు పరిశీలించి ఏఏ సర్వే నంబర్లలో ఎంత మేరకు నరికింది పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## బీసీల ప్రధాన శత్రువు జగన్ రెడ్డి

**డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, బీసీ విభాగం, తెలుగుదేశం పార్టీ**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తరతరాలుగా అణచివేతకు గురవుతూ ఇప్పుడిప్పుడే ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతున్న వెనుకబడిన కులాల ప్రధాన శత్రువు జగన్ రెడ్డి అని బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. సమాజంలో తీవ్రమైన అణచివేతకు గురైన బిసి వర్గాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో



ఎన్డీయే ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు అతని సైకో బృందం పనిచేస్తున్నదని ఉమేష్ ఆరోపించారు. గీత కార్మికులకు ప్రత్యేకంగా పది శాతం మద్యం షాపులను కేటాయించడాన్ని జీర్ణించుకోలేని వైసిపి పెద్దలు,ఓర్వలేని తనంతో హైకోర్టులో పిటిషన్లు వేసి అడ్డుకోవడానికి ప్రయత్నించడం జగన్ రెడ్డి యొక్క జాత్యహంకార ధోరణిని తెలియజేస్తున్నదని ఉమేష్ దుయ్యబట్టారు. బిసి లను, బిసి నాయకత్వాలను అటు రాజకీయంగాను, ఇటు ఆర్థికం గాను అణచివేసే ధోరణిని జగన్ రెడ్డి మానుకోవాలని ఉమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్ భాషా,పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు సునీల్, బిసి విభాగం నాయకులు భాస్కర్,మణి,శివ, సులేమాన్, షబ్బీర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే, కలెక్టర్ భూమి పూజ చేసి, స్థానిక జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. అక్కడ నుండి పిచ్చాటూరు బైపాస్ కూడలి వద్ద చేరుకొని ఆరణియార్ పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలిస్తూ దాని పురోగతిని అక్కడేవున్న ఇరిగేషన్ ఈఈ మదన గోపాల్ ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి స్థానిక ఎస్సీ కాలనీకి నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో వారు పాల్గొని అనంతరం ఆరణియార్ గేట్ల వద్దకు చేరుకొని 14 లక్షల చేప పిల్లలను జలాశయంలో వదిలారు. పక్కనే ప్రైవేటు వ్యక్తులు పెంచుతున్న రంగు చేపలను సందర్శించారు. అనంతరం పిచ్చాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి ప్రజాఆరోగ్యంపై వైద్యాధికారి హమీద్‌ను అడిగి తెలుసుకున్నారు. అర్ధాంతరంగా ఆగివున్న రూ. 35కోట్ల ఆరణియార్ ఆధునికీకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక రైతులు, ప్రజలు ఎమ్మెల్యే ద్వారా కలెక్టర్‌కి విన్నవించారు. నాగలాపురం మండలంలోని వర్షాలకు దెబ్బతిన్న ద్వారకా నగర్ కాజ్ వేను, టీపీ కోట రోడ్డును సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుకొని, ఈ రోడ్డు, వంతెనను తరగతి గదిలో ప్రారంభించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. సురుటపల్లిలోని పల్లికొండేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని స్వామి, అమ్మ వార్లను కలెక్టర్, ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఆలయ తిరుమాడ వీధుల్లో రథం ఊరేగింపు కోసం సిమెంటు రోడ్డు నిర్మించాలని స్థానిక ప్రజలు, భక్తులు విన్నవించగా, తప్పక నిర్మిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. చివరిగా దాసుకుప్పం బైపాస్ రోడ్డు వద్దకు వారు చేరుకొని పరిశీలిస్తున్న సమయంలో ఈ రోడ్డు నిర్మాణా



నికి గతంలో రూ. 26 కోట్లు నిధులు కూడా మంజూరు అయిందని, ఈ రోడ్డు పూర్తి చేయడం వల్ల ప్రభుత్వానికి, ప్రజలకు జరిగే మంచిది ఎమ్మెల్యే కలెక్టర్ వివరిస్తూ పనులు త్వరితగతిన చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు మండలాల్లో సాగిన కలెక్టర్, ఎమ్మెల్యే పర్యటనలో ప్రతిచోట కలెక్టర్‌కు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే వివరిస్తూ అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల కలిగే లాభాలను పూసకొచ్చినట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు, ఎమ్మెల్యే కోరిక మేరకు పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసే విధంగా తప్పక చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అప్పటికే చీకటి పడటంతో సత్యవేడు వరదయ్యపాలెం మండలాల పర్యటనలను రద్దు చేసుకొని కలెక్టర్, ఎమ్మెల్యే తిరుగు పయనమైయ్యారు. ఈ కార్యక్రమాల్లో ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్‌సీడీ స్క్రీనింగ్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహణకు చర్యలు చేపట్టండి

## - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో జరుగుతున్న ఎన్‌సిడి స్క్రీనింగ్ కార్యక్రమంను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు సిఎంసి స్టార్ ఎన్‌సిడి ఐసిఎంఆర్ వారి సాంకేతిక సహకారంతో మరింత సమర్థవంతంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్



కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎన్‌సిడి స్క్రీనింగ్ కార్యక్రమ నిర్వహణకు సంబందించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌సిడి స్క్రీనింగ్‌లో భాగంగా 1,07,038 ఇండ్ల నందు 2,75,467, 18 ఏళ్లు నిండిన వారిని సర్వే పూర్తి చేయడమైనది. ఈ సర్వేలో భాగంగా హైపర్ టెన్షన్ 39762, డయాబెటిస్ 49054, ఓరల్ క్యాన్సర్ 79, బ్రెస్ట్ క్యాన్సర్ 81, సర్వైకల్ క్యాన్సర్ 68 మందికి ఉన్నట్లు నిర్ధారించి వారికి చికిత్స జరగడం జరుగుతున్నదని తెలిపారు. ఈ స్క్రీనింగ్ ప్రక్రియను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన సాంకేతిక సహకారం నిమిత్తం సిఎంసి ఐసిఎం ఆర్ ప్రాజెక్టు సహకరిస్తున్నారని తెలిపారు. సిఎంసి ఐసిఎం ఆర్ ప్రాజెక్టు వారు చేపట్టిన సర్వేలో గుర్తించిన లోటు పాట్లను సరిదిద్దేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రభావతి, జిల్లా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ అరుణ కుమార్, డిపిఎంఓ హనుమంత రావు, ఎన్సిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ శిరీష, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, డాక్టర్ దొరైతైలాల్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ స్టోర్ ఎన్‌సిడి ప్రాజెక్ట్ వారి బృందం పాల్గొన్నారు.

# నేటి నుండి 12వ తేదీ వరకు శ్రీ గోవిందరాజస్వామి వారి తెప్పోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 6 నుండి 12వ తేదీ వరకు తెప్పోత్సవాలు జరుగనున్నాయి. ఏడు రోజుల పాటు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు స్వామివారు దేవేరులతో కలిసి శ్రీ గోవిందరాజస్వామివారి పుష్కరిణిలో తెప్పలపై విహరిస్తారు. ఆ తరువాత ఆలయ మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహిస్తారు. ఫిబ్రవరి 6న శ్రీ కోదండరామస్వామివారు, 7న శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ పార్థసారథిస్వామి వారు, 8న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు, 9న ఆండాళ్ అమ్మవారితో కలిసి శ్రీకృష్ణస్వామివారు, 10, 11, 12వ తేదీల్లో శ్రీ గోవిందరాజస్వామి వారు తెప్పలపై భక్తులకు కనువిందు చేయనున్నారు. చివరి రోజు తెప్పోత్సవం అనంతరం ఎదురు ఆంజనేయస్వామివారి సన్నిధికి స్వామివారు వేంచేపు చేస్తారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి విద్యుత్ సబ్‌స్టేషన్ లో గ్రీన్ ప్యానెల్ కండక్టరు మరమ్మతుకు గురి కావడంతో తొట్టంబేడు మండల పరిధిలో గురువారం మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఆపేస్తున్నట్లు ఈఈ చిన్నరెడ్డెప్ప తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తొట్టంబేడు మండల పరిధిలోని తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయం, సాయిబాబా గుడి, ఎల్ఐసీ కాలనీ, ఈదులగుంట, రామచంద్రాపురం, చిట్టత్తూరు, శివనాథపురం, లక్ష్మీపురం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు ఇది గమనించి సహకరించాలని ఈఈ చిన్న రెడ్డెప్ప కోరారు.

# శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపీ విరామ సమయంలో భారత మహిళా క్రికెటర్ స్మృతి మందాన, హిమాచల్ ప్రదేశ్ ఎక్స్ సీఎం జైరాం ఠాకూర్, విశ్వంభర డైరెక్టర్ వశిష్టలు వేర్వేరుగా స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండలంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.





# ఐఓసీఎల్ నందు భద్రతా ప్రమాణాలు పాటించండి..

## - డిప్యూటీ కలెక్టర్ అనుపమ

## - ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్

**యాదమరి, మేజర్‌న్యూస్:** ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నందు ఎప్పటికప్పుడు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఉండాలని డిప్యూటీ కలెక్టర్ అనుపమ తెలిపారు. యాదమరి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నందు అనుకోని విపత్కర పరిస్థితులను సమర్థ వంతంగా ఎదుర్కోవడానికి జాతీయ విపత్తు ప్రతి స్పందన దళం (ఎన్‌డిఆర్ఎఫ్– నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) వారి ఆధ్వర్యంలో యాదమరి మండలం ఐఓసీఎల్‌లో జరిగే మాక్ డ్రిల్‌ను బుధవారం నిర్వహించారు. ఈ ఆర్ డిఏంపి లెవల్ 3 మాక్ డిజాస్టర్ ఫైర్ డ్రిల్‌ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ చిత్తూరు టెర్మినల్ మరియు సమీపంలోని పెరుమల్లపల్లె గ్రామంలో నిర్వహించారు. ఈ ఆర్‌డిఏంపి లెవల్ 3 ఫైర్ డ్రిల్‌లో సమీప గ్రామాన్ని ఖాళీ చేయించడంతో పాటు, రక్షణ చర్యలు చేపట్టారు. చిత్తూరు జిల్లాలో ప్రమాదకరమైన పెట్రోలియం ఉత్పత్తులను నిల్వ చేసే టెర్మినల్ భద్రతను మెరుగుపరిచేందుకు మరియు అగ్నిమాపక సామర్థ్యాలను ప్రదర్శించేందుకు ఐఓసిఎల్ తన కట్టుబాటును నెరవేర్చే భాగంగా ఈ మాక్ డ్రిల్ నిర్వహించబడింది. జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ డిప్యూటీ కలెక్టర్ అనుపమ, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ రెడ్డి, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్), స్థానిక అగ్నిమాపక దళం, పోలీస్, అంబులెన్స్, బాంబ్ స్క్వాడ్ (డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో) మరియు ఇతర రాష్ట్ర అధికారులు, ఐఓసిఎల్ చిత్తూరు టెర్మినల్ డీజీఎమ్ అమితాబ్ సర్దార్ , సీనియర్ మేనేజర్ అరుణ్ ప్రసాద్ నేతృత్వంలోని బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, జెడి ప్రభాకర్, తాసిల్దార్ పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.



# బీసీలంటే అక్కసు ఎందుకు జగన్ రెడ్డి

## - జిల్లా టిడిపి నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బీసీలు అంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అక్కసు ఎందుకు జగన్ రెడ్డి అని జిల్లా టిడిపి నాయకులు అన్నారు. బుధవారం చిత్తూరు నగరం లోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషక్ మాట్లాడుతూ దేశ రాజకీయాల లోనే ఒక సంచలనంగా ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 3,850 వైన్ షాపుల్లో ,10 శాతం షాపుల్ని రిజర్వేషన్ ద్వారా కల్లుగీత కార్మికులకి కేటాయిస్తే, ఓర్చుకోలేని జగన్ మోహన్ రెడ్డి తన వైసిపి నాయకులు చేత హైకోర్టులో స్టేలు కోసం కోర్టు లో పిటిషన్ దాఖలు చేయటం జగన్మోహన్‌రెడ్డి యొక్క ఓర్వలేని త నానికి నిదర్శనం అన్నారు. బీసీలు ఆర్థికంగా ఎదిగితే చూసి ఓర్చుకోలేకనే ఈ విధంగా హైకోర్టులో, న్యాయస్థానాల్లో తన కార్యకర్తలు, నాయ కులు చేత పిటిషన్లు వేయిస్తు అడ్డుకుంటున్నారన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలను వైన్ షాప్ యజమా నులుగా, బార్ షాప్ యజమానులుగా చేసి ఆర్థికంగా ఉన్నత స్థానం లో పెట్టాలని తాపత్రయ పడుతుంటే చూసి తట్టుకోలేక బీసీలు కూడా వైన్ షాపులా .బీసీలకు కూడా బార్ షాపులు దక్కడమా బీసీలు బీసీలుగానే ఉండాలి అనేటువంటి ఒక కుట్రబుద్ధితో జగన్మో హన్ రెడ్డి పన్నాగాల పన్నుతున్నాడని, గతంలో అమరావతి రాజధాని పైన విషం కక్కిన జగన్మోహన్‌రెడ్డి, ప్రస్తుతం బీసీల ఎదుగుదల పైన విషంకక్కుతున్నాడని, ఏ కులంవారు ఆ కుల వృత్తి చేయాలి అని జగన్మోహన్ రెడ్డి ఇటువంటి కుట్రలకి పూనుకుంటున్నార బీసీలపైన విషం కక్కుతున్నాడు. బీసీలు వ్యాపారస్తులుగా మారటం జగన్మోహన్ రెడ్డికి వైసీపీకి ఇష్టం లేదా, ఎన్ని అడ్డంకులు సృష్టించిన చంద్రబాబు నాయుడు న్యాయస్థానంలో దీటుగా పిటిషన్లు ఎదుర్కొని, స్టే రానీయ కుండా ఎదుర్కొన్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మైనారిటీ పార్లమెంట్ సెల్ కార్యదర్శి షబ్బీర్ భాష ,తెలుగు రైతు పార్లమెంట్ కార్యదర్శి బాబు నాయుడు, బిసి సెల్ పూతలపట్టు అధ్యక్షుడు ధరణి ప్రకాష్ ,తవణంపల్లి మండల పార్టీ కార్యదర్శి మధు యాదవ్, సురేష్ ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.




# శ్రీశక్తి పీఠంలో వేడుకగా ఏడో రోజు శ్రీ రాజశ్యామలా దేవి నవరాత్రులు ఉత్సవాలు


**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాయల చెరువు శ్రీ శక్తిపీఠంలో శుక్రవారం శ్రీ రాజశ్యామలా దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవరోజు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీ శ్వరి మాతజీ శ్రీశ్రీశ్రీ రమ్యానంద భారతీ స్వామినీ దివ్య సమక్షంలో దేవికి శాస్త్రో క్తంగా ప్రత్యేక పూజలు చేసి అనంతరం పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. శ్రీ రాజశ్యామలా దేవి అమ్మవారికి శుష్క ఫలములతో ప్రత్యేక అలంకరణ చేసి వేదపండితులుచే హెూమం జరిగింది. ఆలయంలో ఉన్న స్త్రీ మూర్తులకు సువా సినీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రీ శక్తిపీఠం అమ్మవారిని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. శక్తిపీఠం కార్యనిర్వాకులు భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు.



# చల్లంగా దీవించమ్మ పోలేరమ్మ

## - అంగరంగ వైభవంగా గ్రామ దేవత జాతర

**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** అమ్మా.... జనని మా కష్టాలు తొలగించి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ నెత్తి మీద పెట్టుకున్న వేపాకు, అంబలి కుండలను అమ్మవారి సన్నిధిలో ఉంచుతూ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత పోలేరమ్మను వేడుకున్నారు. మండలంలోని జీలపాటూరు గ్రామంలో గ్రామ దేవత పోలేరమ్మ జాతరను బుధవారం గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 38 ఏళ్లు తర్వాత గ్రామస్తులంతా కలిసి జరుపుకున్న ఈ జాతరకు వేరువేరు రాష్ట్రాలు దేశాల నుండి కూడా అధిక సంఖ్యలో బంధువులు తరలివచ్చారు.ప్రతి ఏటా గ్రామస్తులంతా కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఈ జాతర 38 ఏళ్లు కిందట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గొంజి కొమ్ములను తీసుకుని గ్రామానికి సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిని దాటుతుండగా వరద ప్రవాహంలో కొట్టుకొని పోయి మృతి చెందాడు. దాంతో ఆనాడు ఆగిపోయిన అమ్మవారి జాతరను గ్రామస్తులు ఆధ్వర్యంలో కలిసి మళ్లీ ఇప్పుడు కొనసాగించడంతో భారీగా భక్తజనం తరలివచ్చారు. సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ,, స్థానిక సర్పంచ్ శివకుమార్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణ రెడ్డి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి సిస్టం ఆయకట్టు చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అలాగే డిసిసిబి మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,వైఎస్సార్సీపీ రాష్ట్ర వైద్య విభాగ కార్యదర్శి డాక్టర్ పాలూరు మహేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపాలయ్య, ప్రసాద్, పాండురంగయ్య కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఇంటింటా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



# పిల్లల ఆరోగ్యవృద్ధికి అల్బెండజోల్ 400 మి. గ్రా మాత్ర ఇవ్వండి

## - చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పిల్లల ఆరోగ్యవృద్ధికి ఆల్బెండజోల్ 400 మి మాత్రలు ఇవ్వవలసిందిగా చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయము లోని సమావేశపు మందిరము నందు ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టర్ జాతీయ నులిపురుగల నిర్మూలనా కార్యక్రమానికి సంబంధించిన గోడ



పత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల కడుపులోని కొంకి పురుగు, నులి పురుగు, బద్దె పురుగు గుండ్రని పురుగులను నివారించడం ద్వారా పిల్లల యొక్క ఆరోగ్యవృద్ధి పెంపొందించి తద్వారా ఉన్నత పౌరులుగా ఎదగడం ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశమని, పిల్లల ఆరోగ్యం కోసం నులిపురుగుల నుండి వారికి రక్షణ కల్పించాలని తెలిపారు. పిల్లలు, కిశోర బాలుల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం రక్త హీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని దీని నుండి పిల్లలని కాపాడేందుకు ఈ నెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమములో భాగంగా అన్నీ అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో అల్బెండజోల్ 400 మి. గ్రా. మాత్ర ఉచితంగా ఇవ్వబడునని ఆ రోజు డీ వార్మింగ్ చేయబడిన చేయబడిన పిల్లకు ఫిబ్రవరి 17 న మాప్ అప్ రోజులో అల్బెండజోల్ 400 మి. గ్రా. మాత్రను వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిహెచ్ఎస్ డా ప్రభావతి, డిపిఎంఓ హనుమంత రావ్, ఎన్‌సిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ డా. శిరీష, ఇతర సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ భూసేకరణ ఆర్డీఓ బాధ్యత

## - తెలుగు తమ్ముడు భూ కబ్జాపర్వంపై తనకేం తెలియదు అంటూ తహశీల్దార్ వివరణ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** "తెలుగు తమ్ముడు భూకబ్జా పర్వం" సూర్య దినపత్రికలో వచ్చిన వార్త కథనంపై స్పందించిన రేణిగుంట తాసిల్దార్ సురేష్ బాబు. బుధవారం తాసిల్దార్ సురేష్ బాబును సూర్య ప్రతినిధి వివరణ కోరగా రైల్వే లైన్ భూసేకరణకు సంబంధించి పనులు ఆర్డిఓ అధికారి ఆధ్వర్యంలో జరుగుతుందని వివరణ ఇచ్చారు. గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ తన తల్లి పైన ఇచ్చిన పత్రం నకిలీ పత్రం అని బాధితురాలు ఆరోపిస్తుందని వివరించగా అందుకు సంబంధించి నాకు ఎటువంటి అవగాహన సంబంధం లేదంటూ జారుకునే ప్రయత్నం చేశారు. రైల్వే భూ సేకరణకు సంబంధించి కానీ, పట్టాలకు సంబంధించి, పరిహారానికి, సంబంధించి ఏదేనా పూర్తి సమాచారం కావాలంటే ఆర్డిఓ అధికారులు సంప్రదించాలని సూచించారు.






# నగరపాలక పరిధిలోని సచివాలయాలను పరిశుభ్రంగా ఉంచండి

## - తడి, పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని, తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 22 వ వార్డులోని రాళ్ళపల్లి కూడలి, ఎల్.బి.నగర్, పద్మావతి నగర్, సరస్వతి నగర్, మునిరెడ్డి నగర్, తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి కమిషనర్ తనిఖీలు నిర్వహించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పక్కనే ఉన్న సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో సిబ్బందికి, ప్రజలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. సచివాలయాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. రెసిడెన్స్ అసోసియేషన్ నాయకులు, ప్రజలకు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇస్తే కలిగే ప్రయోజనాల గురించి కమిషనర్ స్వయంగా వివరించారు. నగరంలో ప్రజలు తమ సమస్యలను తెలిపితే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మహేష్, లలిత, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఆర్.ఐ. రాజశేఖర్, తదితరులు ఉన్నారు.




## ఈ నెల 12 నుండి 15 వరకు

# తుడాలో ఎల్ఆర్ఎస్, బిపిఎస్ మేళా: ఉపాధ్యక్షురాలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణాభివృద్ధి శాఖ(తుడా) ఆధ్వర్యంలో ఈనెల 13,14,15 తేదీల్లో మేళా నిర్వహించనున్నట్లు ఉపాధ్యక్షురాలు ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020 పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్. (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ 2020), 2019 బి.పి.ఎస్. (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ 2019)కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించేందుకు మరో అవకాశం ఇస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ఫిబ్రవరి 13,14,15 తేదీలలో పెండింగ్‌లో ఉన్న అన్ని ఎల్ఆర్ఎస్., బిపిఎస్. దరఖాస్తుల పరిష్కారానికి ఈ ప్రత్యేక మేళా నిర్వహించనున్నామని తెలిపారు. కావున దరఖాస్తుదారులు, ఎల్‌టిపిలు ఫిబ్రవరి 13 నుండి15 వరకు ఉదయం 10 నుండి 6 గంటల వరకు తుడా కార్యాలయాన్ని సందర్శించి ఈ దరఖాస్తులను పరిష్కరించుకోవాలని ఉపాధ్యక్షులు ఓ ప్రకటనలో తెలిపారు.



# ఏడాదిలోగా లబ్ధిదారులకు టెడ్కో గృహాల పంపిణీ

## - టిడ్కో చైర్మన్ వి. అజయ్ కుమార్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో టిడ్కో గృహాలు అన్నింటిని పూర్తి స్థాయిలో సిద్ధం చేసి ఈ ఏడాదిలో నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ చెప్పారు. బుధవారం చిత్తూరు నగర పాలక పరిధిలోని పూనేపల్లి వద్ద నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను ఆంధ్ర ప్రదేశ్ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ పరిశీలించారు.గృహ సముదాయం లోని అన్ని రకాల గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ టిడ్కో గృహాలను అన్ని మౌలిక వసతులతో పూర్తి చేసి వీలైనంత త్వరగా లబ్ధిదారులకు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మున్సిపల్ మంత్రి నారాయణ ఆదేశించారని ఇందులో భాగంగా రాష్ట్రంలోని టిడ్కో గృహ సముదాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. చిత్తూరులోని గృహ సముదాయాల్లో 2,800 గృహాలకు 2,400 వరకు పూర్తి చేయడం జరిగిందని.. మిగిలిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గృహాలతో పాటు వీధి దీపాలు, వీధులు, కాలువలు వంటి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయనున్నట్లు చెప్పారు. రుణాల కోసం బ్యాంకుల నుంచి ఒత్తిడి ఎక్కువగా ఉందని చాలామంది లబ్ధిదారులు వాపోతున్నారని ఈ విషయంలోనూ తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో లబ్ధిదారులకు తగిన న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద,చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత,కమిషనర్ నరసింహ ప్రసాద్, టిడ్కో ఈఈ దేవిక, డీఈ వెంకట ముని, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## శ్రీనివాస మంగాపురంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి

# బ్రహ్మోత్సవాలు వైభవంగా జరపాలి

## - 18వ తేదీన ధ్వజారోహణతో ప్రారంభమై 26వ తేదీ ధ్వజా అవరోహణతో ముగుస్తుంది
## - 22 న గరుడసేవ : జేఈఓ వి. వీరబ్రహ్మం

తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్: శ్రీనివాసమంగాపురంలో వెలసి ఉన్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జేఈఓ బుధవారం సాయంత్రం అధికారులతో శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 18వ తేదీ ధ్వజారోహణంతో ప్రారంభమై ఈ నెల 26వ తేదీన ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలకు రాజీలేని విధంగా ఏర్పాట్లు చేసి తిరుమల బ్రహ్మోత్సవాలను తలపించేలా నిర్వహించాలని ఆదేశించారు. ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పుష్పాలంకరణలు, ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ముందస్తుగా క్యూలైన్లు, చలువ పందిళ్లు, అన్ని కూడళ్లలో ఫ్లెక్సీ బోర్డులు, విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో వివిధ దేవతామూర్తుల కటౌంట్లు, దేదీప్యమానంగా విద్యుద్దీపాలంకరణలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రచార రథాల ద్వారా చుట్టుపక్కల గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలలో అవసరమైనంత మంది శ్రీవారి సేవకులను అందుబాటులో ఉంచాలని ముఖ్య ప్రజాసంబంధాల అధికారికి సూచించారు. వాహన సేవలను ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయాలన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో రోజువారి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, వాహనసేవల్లో స్వామి, అమ్మవార్లకు అలంకరించే ఆభరణాలు అకర్షణియంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 22వ తేదీన గరుడసేవ రోజున అలంకరించేందుకు లక్ష్మీహారం, గోదాదేవి మాలలను ఊరేగింపుగా తీసుకొచ్చే మార్గాలను ముందస్తుగా పరిశీలించాలన్నారు. హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు, వాహనసేవల ముందు భజనలు, కోలాటాలు ఏర్పాటుచేయాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా మొబైల్ మరుగుదొడ్లు, అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఆరోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, ఫైర్ఇంజన్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. టిటిడి విజిలెన్స్ అధికారులు, పోలీసులు సమన్వయం చేసుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, ఎస్ఈ(ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, ఈఈ జగన్మోహన్ రెడ్డి, హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యదర్శి రఘునాథ్, విజిఓ సదాలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వేషధారణలతో అలరించిన వీక్ష ది స్కూల్ చిన్నారులు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో సీతారామ, వశిష్ఠ మహర్షి వేశాధారణలలో వీక్ష ది స్కూల్ విద్యార్థులు తాతిరెడ్డి వేదాహర్షిత రెడ్డి (రాముడు) రుత్విక్ సింహారెడ్డి(వశిష్ఠ మహర్షి) అన్నమయ్య (డాక్టర్ శ్రీరామ్ బాబు) అలరించారు. స్థానిక ఎం.ఆర్.ఓ కార్యాలయాల వద్ద గల శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా వీక్ష ది స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన సీతారామ,వశిష్ఠ మహర్షి వేషధారణలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కె.విమల మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక కళల పట్ల ప్రతిభ కనబర్చడం పట్ల విద్యార్థులలో రామాయణ, మహాభారత, పురాతన కావ్యలు, కవులు, దేవుళ్ళ, పెద్దల పై గౌరవం, నమ్మకం కలిగి రాబోయి తరం పిల్లలు భారతదేశ గౌరవాని పై స్థాయిలో నిలపగలరుని తెలిపారు.

## ఉపాధి రుణాలపై బ్యాంకర్లతో సమీక్ష



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్వయం ఉపాధి రుణాలపై మండలంలోని వివిధ బ్యాంకు మేనేజర్లతో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలాజీ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వయం ఉపాధి రుణాలకు షెడ్యూల్, ఆన్లైన్ దరఖా స్తులు, విధి విధానాల గురించి బ్యాంకర్లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రాయలపేట, కల్లుపల్లి ఇండియన్ బ్యాంకు, రాయలపేట, పెద్దపంజాణి యూనియన్ బ్యాంక్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలిక మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే భాను



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం నింద్ర మండలం, కె ఆర్ పాలెంకి చెందిన బాలిక టి. హరీష పాముకాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందింది.వీరి మృతదేహాన్ని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్.సందర్శించి నివాళులు అర్పించారు.

## ఇంటి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇంటి, నీటి పన్నులు, చెల్లించి అభివృద్ధికి సహకరించాలనిఈ ఓ నాగరత్నం అన్నారు. కార్వేటి నగర్ మేజర్ పంచాయతీలో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రస్తుతం వేసవి ఎక్కువగా ఉన్నందున నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## దోబీ గాట్లను సందర్శించినబీసీ కార్పొరేషన్ పిడి శ్రీదేవి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని కొత్త ఇల్లు సమీపంలో ఉన్న ధోబి గట్లను బీసీ కార్పొరేషన్ పిడి శ్రీదేవి బుధవారం సందర్శించారు. ఆమె మాట్లాడు తూ ఈ గాట్ల మరమ్మతుకు కాలువలు ఏర్పాటు చేయ డానికి రోడ్డు ఏర్పాటు చేయడానికి బీసీ కార్పొరేషన్ ద్వారా నిధులను మంజూరు చేస్తామన్నారు ఈ కార ్యక్రమంలో రజిక సంఘ సభ్యులు రమేష్ ,గంగాధర్, నాగరాజు, రెడ్డప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం ఎస్టియు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డప్ప ఎంపీడీవో బాలాజీ చే ఎస్టియు మండల అధ్యక్షులు బాబు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గురు ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపంజాణి మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి శివ ప్రకాష్ బాబు,డివిజనల్ కన్వీనర్ నారాయణస్వామి, రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ అంజాద్ అలీ ఖాన్, జిల్లా కౌన్సిలర్ నాగరాజు, లక్ష్మీపతి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# క్షేత్రస్థాయిలో ప్రమాదాలను నివారించండి..

### -ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజ్ఞప్తి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** విద్యుత్ సబ్ స్టేషన్లలో పనిచేస్తున్నటువంటి కార్మికులు ఇన్సూరెన్స్ లేని ప్రదేశాల్లో మరమ్మతులు చేస్తూ ప్రమాదాలకు గురవుతుండడంతో..వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున క్షేత్రస్థాయిలో ఈ ప్రమాదాలు జరగకుండా నివారించాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు విజ్ఞప్తి చేశారు.బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..సబ్ స్టేషన్ల నిర్మాణానికి భూములు ఇచ్చినటువంటి రైతులు,మూడు దశాబ్దాలకు పైగా విద్యు త్ సంస్థలో విధులు నిర్వహిస్తున్నటువంటి కార్మికులను అన్ స్కిల్డ్ నుండి పదోన్నతి ఇవ్వాలని విద్యుత్ కార్మిక సంఘాలు కోరగా,విద్యుత్ యాజమాన్యం వారికి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. వేతనం తక్కువైనా కూడా విధులు నిర్వహిస్తున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ లను డివిజన్స్ స్థాయిలో వారిని వినియోగించుకుంటూ,పొరపాటు జరిగినప్పుడు జీతాలు కట్ చేస్తూ,వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని,దీనిని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు.ప్రధానంగా సబ్ స్టేషన్ లలో వాచ్మెన్ లేకపోవడం,స్కిల్డ్ కార్మికుడు ఒక్కడే ఉండడం



కారణంగా ప్రజలకు, అధికారులకు మధ్య నలిగిపోతూ సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నచిన్న కర్మాగా రాలకు సైతం వాచ్మెన్ నియామకం జరుగుతోంది. విద్యుత్ యాజ మాన్యం విద్యుత్ సబ్ స్టేషన్లలో మాత్రమే కార్మికులను నియామకం చేసుకుంటే..వీరు మాత్రం గౌరవ ప్రభుత్వ పెద్దల పేరుతో కార్మికులకు పని భారాన్ని పెంచి పెద్దలపట్ల వ్యతిరేక భావాన్ని కలగజేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి కార్మికుల యొక్క విధివిధానాలను పూర్తిగా రూపకల్పన చేయాలని సుధాకర్ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో అసోసియేషన్ చిత్తూరు జనరల్ సెక్రెటరీ దివాకర్ రెడ్డి,తిరుపతి ఆపరేషన్ ప్రెసిడెంట్ గుణ,తిరుపతి ఆపరేషన్ సెక్రటరీ చంద్ర, డివిజన్ కార్మికులు గోపి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు మృతికి కారణమైన డ్రైవర్‌ను అరెస్టు చేసిన పోలీసులు

**నగరి, మేజర్‌న్యూస్:** నగరిలో ఈ నెల 2వ తేదీ సాయంత్రం సాయి బాబా గుడి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంకు సంబంధించి రెండు వాహనాలను భారతీ బస్సును సిమెంట్ లారీని, డ్రైవర్‌ను




పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరూ డ్రైవర్లు తిరుపతి నుంచి వస్తున్న లారీ తిరుపతి వైపు వెళ్తున్న బస్సు వారి ముందు వెళుతున్న వాహనాలను ఓవర్టేక్ చేస్తూ లైటింగ్ సరిగా తెలియక అతివేగం అజాగ్రత్త నిర్లక్ష్యంతో బండ్లను నడపడంతో బస్సులోని నలుగురు ప్రయాణికులు మృతిచెందారు. 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. సంఘటనలో లారీ ఆపకుండా పారిపోయి చెన్నైకి వెళ్లిపోయింది. పోలీసులు సీసీ కెమెరాల ద్వారా లారీని గుర్తించి చెన్నైలోనే పూందమల్లి వద్ద లారీని పట్టుకొని డ్రైవర్ని అరెస్ట్ చేశారు. దీనిపైన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నగరి డీఎస్పి నగరి సీఐ మహేశ్వర అందరూ జాయింట్ ఇన్స్పెక్షన్ విచారించారు. ఇద్దరూ డ్రైవర్లు సుమారు 8:45 గంటల సమయంలో తిరుపతి నుంచి వస్తున్న లారీ తిరుపతి వైపు వెళుతున్న బస్సు వారి ముందు వెళ్తున్న వాహనాలను ఓవర్టేక్ చేస్తూ లైటింగ్ సరిగా తెలియక వాళ్ళ యొక్క అతివేగము అజాగ్రత్త నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదానికి కారణమైనట్లు వివరించారు.

## శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేయాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలని,శ్రమశక్తి సంఘాలను ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందికి ఎంపిడిఓ బాలాజీ ఏపీఓ మురుగేషన్ సూచించారు. ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బందితో బుధవారం మధ్యాహ్నం ఎంపిడిఓ, ఏపీఓ మురుగేషన్ సమావేశాన్ని నిర్వహించారు. గోకులం షెడ్ల నిర్మాణం పూర్తి చేయాలని, హౌసింగ్ బిల్లుల చెల్లింపులకు సంబంధించి ఉపాధి హామీ మేన్ డేస్ అప్డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు.

## ఘనంగా చిత్తడి నేలల దినోత్సవం




**పలమనేరు, మేజర్‌న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిఎల్ఎస్ ఫారం నందు బుధవారం ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కార్ప్స్ వారి సౌజన్యంతో ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా నేల నీటి సంరక్షణ వినియోగం సేంద్రియ వ్యవసాయం ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇంకను ప్రత్యక్ష పరిశీలన కోసం రైతుల పొలాల దగ్గరికి విద్యార్థులను తీసుకుని వెళ్లి రైతులకు,విద్యార్థులకు నేల నీటి వినియోగం సంరక్షణ గురించి తెలియజేయడం జరిగింది. అలాగే రైతులకు విద్యార్థులకు నేల సారవంతంలో సూక్ష్మజీవులు పాత్ర, మట్టి నమూనాల పరీక్షలు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మెలకువలు, చీడపీడల నివారణ,ఎరువుల వినియోగం ఆధునిక నీటిపారుదల పద్ధతులు, వంటి అనేక విషయాలను తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. చెంగప్ప, ఏపీ ఎన్జీసి క్లస్టర్ కోఆర్డినేటర్ ఎన్.ప్రతాప్, పిఈటి రమణ,తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండయాదవ్‌కు టీడీపీ నేతల శుభాకాంక్షలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ కు గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో కోదండ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా గురుసాల కిషన్ చంద్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాంబేడు గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో టపాకాయలు పేల్చడం నిషేధించండి. శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ కి శ్రీకాళహస్తి పట్టణం వ్యాపారస్తులు వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో ఎవ్వరు మరణించిన శ్రీకాళహస్తి పట్టణంలో రోడ్లపై విచ్చల విడిగా టపాసులు పేల్చడం జరుగుతుంది. దీని ఫలితంగా వల్ల షాపులు పైకి అగ్గి రవ్వలు పడి బట్టలు పాడవ్వడం సామగ్రి దెబ్బతినడం, రోడ్ల పక్కన పార్క్ చేసివున్న వాహనాలు డామేజ్ కావడం జరుగుతున్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలో ఎక్కడ టపాసులు పెట్టడానికి అనుమతిలేకుండా చూడవలసినదిగా కోరారు. ఈ విషయంపై త్వరలో కోర్టులో ప్రైవేట్ పిటిషన్ వేయడం జరుగుతుందని తెలిపారు. ఒకవేళ టపాసులు పేల్చదలిస్తే ఎవరికి యిబ్బంది లేని పరిసరాలలో ఆకాశ సువ్వలు లేక షాట్లు పేల్చుకొనుటకు అభ్యతరం లేదని తెలిపారు.



# భవిత కేంద్రం తనిఖీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక భవిత కేంద్రాన్ని సహిత విద్య సమన్వయకర్త జయప్రకాష్ నాయుడు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పిల్లలతో కొంత సేపు మాట్లాడి విద్యపరమైన విష యాలను గురించి వారి యొక్క జ్ఞానతనమైన విష యాలను గురించి అడిగి తెలుసుకున్నారు పిల్లల అభిరుచులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల యొక్క శారీరిక, మానసిక పరిస్థితులను సహిత విద్య ఉపాధ్యాయురాలతో అడిగి తెలుసుకున్నారు తర్వాత భవిత కేంద్రం యొక్క రికార్డ్స్ రిజి స్టర్స్‌ను పరిశీలించి అక్కడ ఉపాధ్యాయులతో కొంతసేపు మాట్లాడి మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహిత ఉపాధ్యాయురాలు సింధుజ రేఖ పిల్లలు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల దరఖాస్తు గడువు పొడిగింపు

**– ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ అరుణ కుమారి**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కల్లుగీత కులాలకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కల్పిస్తూ జిల్లాకి 23మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ అరుణ కుమారి తెలిపారు. ఈనెల 8వ తేదీ సాయంత్రం 5గంటల వరకు గడువు ఉందన్నారు. 10న తిరుపతి కలెక్టర్ కార్యాల యంలో లాటరీ పద్ధతి ద్వారా గీతకార్మికులకు షాపులు కేటా యించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు రూ.2 లక్షల దరఖాస్తు రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలియజేశారు. నాయుడుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ స్టేషన్ పరిధిలోని మండలాల కాంట్రాక్టర్లు, ప్రజలు గమనించాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ అరుణ కుమారికోరారు.

# విద్యార్థులకు ఎస్ఎస్‌సి మోడల్‌పేపర్ పుస్తకాలు పంపిణీ



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ముబ్బు సూర్య నారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవ కార్యక్ర మంలో భాగంగా బుధవారం తిరుపతి లోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోడల్ పేపర్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి అనేది మీ జీవితానికి మొదటి మెట్టు అని, ఈ మోడల్ మెటీరియల్ పుస్తకాలతో విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించాలన్నారు. అలాగే ముబ్బు సూర్య నారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ముబ్బు సూర్యనారాయణరెడ్డి డివైడి ఈ ఓ బాలాజీ, ఎంఈఓ 2 భాస్కర్ నాయక్, విశ్వం స్కూల్ అధినేత విశ్వనాథరెడ్డి, హెచ్‌ఎం మునిశేఖర్, డాక్టర్ జయ ప్రసాద్, డాక్టర్ తేజవతి విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక డైరీ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సూర్య దిన పత్రిక నూతన సంవత్సరం డైరీని బుధవారం మాజీ శాసనసభ్యులు ఎస్సి వి నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కులుకు సూర్య దినపత్రిక ఎనలేని కృషి చేసిందని తెలిపారు. ప్రజలకు. ప్రభుత్వానికి సూర్య దినపత్రిక వారధిగా నిలవాలని కోరారు.

# కాలూరు శ్మశానంలో చెట్లు నరికి వేత

**– సర్పంచ్ భారతిపై ఆరోపిస్తున్న టిడిపి నాయకులు**

**– తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో, కలప, ట్రాక్టర్ నుసీజ్ చేసిన అధికారులు**



**చంద్రగిరి మేజర్‌న్యూస్:** వృక్షో రక్షితి రక్షితః అంటే చెట్లను మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రభుత్వాలు చెబుతున్న ప్పటికీ ఇక్కడ పాలకులు స్మశానములో ఉన్న చెట్లను నరికి వేస్తున్నారు. ఆ చెట్లను కలపను అక్రమముగా తరలిస్తున్నట్లుగా తెలుస్తుంది. తిరుపతి రూరల్ మండలం సి మల్లవరం గ్రామపంచాయతీ కాలూరు స్మశానంలో ఉన్న వేల రూపాయల విలువచేసే చెట్లను కొంతమంది నరికి అక్రమంగా తరలిస్తుండగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఇన్చార్జి మనోహర్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం అడ్డుకున్నారు. కూలీలను విచారించగా సర్పంచ్ భారతి, ఆమె భర్త తిమ్మారెడ్డి చెట్లను విక్రయించారని తమకు తెలిసిందని సి మల్లవరం గ్రామ టిడిపి ఇన్చార్జి మనోహర్ చౌదరి మీడియాకు తెలిపారు. ఈ ఘటనపై తాము చంద్రగిరి మండల తహశీల్దార్ కు ఫిర్యాదు చేశామని దీంతో స్పందించిన తహశీల్దార్ వెంటనే అధికారులు పంపి, అక్రమంగా నరికివేసిన కలపను సీజ్ చేశారని ఆయన పేర్కొన్నారు. అలాగే అక్కడ ఉన్న ట్రాక్టర్ను చంద్రగిరి పోలీస్ స్టేషన్ కు తరలించారని మనోహర్ చౌదరి మీడియాకు వివరించారు.

# పేదల వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ బడ్జెట్ ప్రతులు దగ్ధం



**నగరి, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతాంగం కార్మిక పేదల వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ బడ్జెట్ ప్రతులను తగలబెట్టిన ఏఐటీయూసీ నాయకులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతాంగ కార్మిక పేదల వ్యతిరేక బడ్జెట్ను దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు నగరిలో ఏఐటియుసి సీనియర్ నాయకులు వేలన్ అధ్యక్షతన బడ్జెట్ కాపీలను తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో పూర్తిగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన బడ్జెట్ గా ఉన్నది రాష్ట్రంలో ఉన్న కోట్లాదిమంది రైతులు కార్మికులు పేదలను ఆదుకునే విధంగా బడ్జెట్ లేదు. కావున ఈరోజు జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు నగరిలో బడ్జెట్ ప్రతులను బస్టాండ్ కూడలిలో తగులు పెట్టడం జరిగింది. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను ఈరోజు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్ లను తీసుకొని రావడం జరిగింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల ఉద్యోగులు అనేక పోరాటాలు చేసిన సమ్మెలు చేసిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నది. రైతన్న సమస్యలు పరిష్కరించాలని సంవత్సరాలుగా ఢిల్లీలో పోరాటం చేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వం రైతులని విస్మరించడం బాధాకరం ఈరోజు బడ్జెట్లో స్కీం కార్మికులకు (ఆశ అంగన్వాడి మధ్యాహ్నం భోజనం కార్మికులకు) సంబంధించి గాని నిధులు కేటాయించకపోవడం దారుణం రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకించడాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలు లక్షలాది కోట్లు బ్యాంకులో దోచుకుని విదేశాలకు వెళ్లిన వారిని పైన కేంద్ర ప్రభుత్వం కనీసం చర్యలు తీసుకోలేదు కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే సబ్సిడీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఏఐటియుసి సీనియర్ నాయకులు వేలన్ ఆటో టాక్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శేఖరు బాషా ఏఐటియుసి నాయకులు సతీష్ రమేష్ సత్తార్ ఏసుదాస్ చీరావుద్దీన్ చిన్న రాజ్ రాజేంద్ర నాయకులు పాల్గొన్నారు.

# గుండెపోటుపై అవగాహన కార్యక్రమం



**పెనుమూరు మేజర్‌న్యూస్:** గుండెపోటు అనేది ఎమర్జెన్సీ అని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. సకాలంలో వైద్యం అందిస్తే గుండెపోటు నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. గుండె వైద్య అధికారి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గుండెపోటు వల్ల వచ్చే అనార్థాలను, గుండెపోటుపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు వల్ల కలిగే మార్పు యొక్క పరిధి గుండె తనను తాను బాగుచేసుకోవడానికి లేదా మరింత నష్టం జరగకుండా నిరోధించడానికి చాలా ఎక్కువ. అయితే, ముఖ్యంగా, కార్డియోపోయిటిక్ స్టెమ్ సెల్ థెరపీ ఈ వ్యాధి-ప్రేరిత మార్పులలో మూడింట రెండు వంతులను పూర్తిగా లేదా పాక్షికంగా తిప్పికొట్టింది, అంటే వ్యాధి బారిన పడిన అన్ని సెల్యులార్ ఫంక్షనల్ వర్గాలలో 85% చికిత్సకు అనుకూలంగా స్పందించాయి. ఎవరైనా గుండెపోటుతో ఆసుపత్రికి వస్తే వెంటనే వారికి ఈసీజీ తీసి గుండెపోటు వచ్చిందనినిర్ధారించవచ్చున్నారు. వెంటనే ఆరోగ్య కి గుండెలోని రక్తం గడ్డ కట్టకుండా ఉండడానికి టేనిక్ ప్లస్ అనే టీకా అందించవచ్చున్నారు. ఏ టీకా 45 వేల రూపాయలు విలువ కలిగి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందజేస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోమన్నారు. గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు జాగ్రత్తలతో పాటించి కాలంలో వైద్య సేవలు అందించుకుని తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# సాఫీగా మండల సర్వసభ్య సమావేశం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా సాగింది. స్థానిక ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయా శాఖల అధికా రులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమా నికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను లేవనెత్తి అధికారుల ను నిలదీశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, గడ్డం అరుణా రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అవృవద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడాన్ని వారు తప్పు బట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 3 వేల కిలోలు రేషన్ బియ్యం స్వాధీనం

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న 3 వేల కిలోలు రేషన్ బియ్యాన్ని మంగళవారం రాత్రి బసవయ్యపాళెం వద్ద తొట్టంబేడు రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయ సీని యర్ అసిస్టెంటు నారాయణస్వామి బుధవారం శ్రీకాళహస్తి పౌరసరఫ రాల గోదాం అధికారులకు అప్పగించారు. రేషన్‌బియ్యం అక్రమ రవా ణాపై శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.



# గంగాధరంకు నివాళులర్పించిన కూటమి అభ్యర్థులు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండ లంలోని డిఎం.పురం గ్రామానికి చెందిన గంగాధరం అనారోగ్యంతో మృతి చెం దాడు.. ఆయన మృతదేహానికి జన సేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, కృష్ణాపురం జలాశయం అధ్యక్షుడు అన్నామలై, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు రవి యాదవ్, హేమం త్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వెంకట ముని, మృతదే హానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ఎన్ని విశేషాలని ఇతని సేవలు మరువలేవన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉసు రుపాటి విజయ్, మండల బూత్ కన్వీనర్ మండి సురేష్, స్థానిక మాజీ సర్పంచ్ వెంకట ముని, జనసేన నాయకులు దివాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన మండలంలోని జీలపాటూరు గ్రామం నందు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని జీలపాటూరు గ్రామనికి చెందిన మగ్గాం నరసయ్య (33) వెంకటగిరి నందు బేటాలియన్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం మగ్గాం నరసయ్య బాత్రూంలోకి వెళ్లిన వెంటనే ఉన్నట్టుండి గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలిపడిపోయాడు .బంధువులు వెంటనే హుటా హుటిన నాయుడుపేట ప్రవైట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందారని వైద్యులు చెప్పడంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొనివచ్చారు. దీంతో మగ్గాం నరసయ్య మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అములుకున్నాయి.

# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి : కలెక్టర్



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** గ్రామస్థాయి లో పారిశుధ్య కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలో భాగంగా బుధవారం పెద్దపంజాణి మండల కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేసారు. అనంతరం పలమనేరు డివిజన్ ఆర్డీఓ భవాని, తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎంపిడిఓ బాలాజీలతో కలసి తహశీల్దార్ కార్యాలయం లో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. మంచినీటి ట్యాంక్‌లను ఎప్పటికపుడు క్లినింగ్ చేసేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. విఆర్‌ఓలు తప్పనిసరిగా ప్రతి రోజు గ్రామ సచివాలయాలకు వెళ్లాలని, సచివాలయ సిబ్బంది అటెండెన్స్ పెట్టాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారమయ్యే రెవెన్యూ, లో మండల స్థాయి అధికారులు పర్యటించి సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయాలి తప్ప అర్జీదారులను ఆఫీసులు చుట్టూ తిప్పించుకోవద్దని మండలస్థాయి అధికారులు ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన రెవెన్యూ సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. కలెక్టర్ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చా టరన్న విషయాన్ని తెలుసుకొని సమస్యలతో వచ్చిన కొందరు అర్జీదారుల నుంచి కలెక్టర్ అర్జీలను స్వీకరించి, సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామని అర్జీదారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్టు తీసే దెవ్వరు ?

(మొదటిపేజీ తరువాయి)

ధరకే మద్యం విక్రయించాలనే నిబంధన పెట్టింది. ఆ నిబంధన మేరకే వైన్ షాపుల టెండర్ పిలిచింది. టెండర్ దక్కించుకున్న మద్యం వ్యాపారులు కష్టమో నష్టమో కూటమి ప్రభుత్వ నిబంధనలు మేరకు వ్యాపారం నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తుంటే. సిండికేట్ తో చేతులు కలిపిన ఆ బడా నేతలు ప్రతి ఊరిలో ఓ ఐదు బెల్ట్ షాపులకు పైగా ఏర్పాటు చేసి టెండర్ తగ్గించుకున్న వ్యాపారులకు చుక్కలు చూపిస్తున్నారని తెలిసింది. అన్నీ తెలిసిన ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకుందామని ఒక అడుగు ముందుకేస్తే ఆ కాపాలకుల ఒత్తిళ్లు కారణంగా మౌనంగా ఉండిపోతున్నారని తెలిసింది. బెల్ట్ షాపుల కారణంగా మందు ప్రియులకు ప్రతి బాటిల్ పై రూ.40కీ పైగా అదనపు భారం పడేలా అక్కడి పరిస్థితి తయారయ్యిందని తెలిసింది. అక్కడి సిండికేట్ బ్యాచ్ బెల్ట్ షాపులతో షాపుకు పదివేలు చొప్పున డిపాజిట్ కూడా చేయించుకుంటుందని సమాచారం. పాలకుల వత్తిళ్ల కారణంగా ఎక్సైజ్ అధికారులు ఏ విధంగా మౌనంగా ఉన్నారో, వారికి తామేమి తీసిపోము అన్నట్లుగా సెబ్ పోలీసులు స్టేషన్‌కే పరిమితం కావడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇదంతా ఎక్కడో కాదు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లో చోటు చేసుకుంటున్న బెల్టు షాపుల వ్యవహారం అని తెలిసింది. యదేచ్ఛగా పట్టపగలే బెల్టు షాపుల్లో పట్టపగలే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న సంబంధిత శాఖ అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి అక్కడ తయారు అయిందని తెలిసింది. ఈ బెల్టు షాపుల నిర్వహణ కారణంగా కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా ఉందని పలువురు నిజాయితీ కార్యకర్తలు, నాయకులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధి ఈ విషయంపై చొరవ చూపి బెల్ట్ షాపులు లేకుండా, టెండర్ దక్కించుకున్న వైన్ షాపుల్లోనే ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

# పేదింట మెరిసిన విద్యా కుసుమం

## ఎంబీఏలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని మౌనిక

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ ఇద్దరు కుమార్తెలను ఉన్నత చదువులు చదివించాలని సంకల్పంతో తాను పడే కష్టాలు బిడ్డలు ఎదుర్కొన కూడదని ఉద్దేశంతో ఇద్దరు కుమార్తెలను మాస్టర్ డిగ్రీలు చేయించగా వారిలో చిన్న కుమార్తె ఎంబీఏలో కళాశాల టాపర్‌గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించి అందరి ప్రశంసలు పొందుతుంది. మండలంలోని చిల్లకూరు గ్రామం అరుంధతి కాలనీకి చెందిన వంకపూరి రమణమూర్తి, మల్లమ్మ దంపతులకు పుష్పాంజలి, మౌనిక ఇద్దరు కుమార్తెలు. మల్లమ్మ అతి తక్కువ వేతనంతో అంగన్ వాడి వర్కర్‌గా పనిచేస్తుంది. రమణమూర్తి చిన్నచిన్న వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ తమ ఇద్దరు కుమార్తెలను మాస్టర్ డిగ్రీలు చేయించారు. పెద్ద కుమార్తె పుష్పాంజలి తిరుపతి మహిళా యూనివర్సిటీ లో ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. చిన్న కుమార్తె మౌనిక చిన్నతనం నుండి విద్య పట్ల అపారమైన మక్కువతో శ్రద్ధగా చదువుతుంది. స్థానిక ప్రభుత్వం పాఠశాలలో 1 నుండి 5 వరకు చదివి 6 నుండి 10 వరకు పుదూరు ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివింది. ఇంటర్మీడియట్ గూడూరు సెంట్ మేరీ జూనియర్ కళాశాలలో పూర్తి చేసింది. బిఎస్సి గూడూరు డిఆర్డబ్ల్యూ కళాశాలలో పూర్తిచేసిన మౌనిక అదే కళాశాలలో ఎంబీఏ చదివి ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో 80% మార్కులతో కళాశాల టాపర్గా నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. దాంతో గత నెల 28న సింహపురి యూనివర్సిటీ ఆచార్యుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం అందుకున్నది. రెక్కాడితే గాని పూట గడవని కుటుంబానికి చెందిన మౌనిక చదువు పట్ల శ్రద్ధతో ఉన్నత చదువుల్లో గోల్డ్ మెడల్ సాధించడం పై తల్లిదండ్రులు, అధ్యాపకులు, స్థానికులు తదితరులు అభినందనలు తెలియజేస్తున్నారు.



# నేనూ.. సేవకుడినే చైర్మన్

## శ్రీవారి భక్తులకు సేవ చేస్తే శ్రీవారికి సేవ చేసినట్లే

## టీటీడీచైర్మన్ బీఆర్ నాయుడు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి భక్తులకు సేవ చేస్తే శ్రీవారికి సేవ చేసినట్లేనని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలోని శ్రీవారి సేవా సదనము – 2 భవనంలో బుధవారం సాయంత్రం శ్రీవారి సేవకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఛైర్మన్ మాట్లాడుతూ, శ్రీవారి సేవ చేసే మహాభాగ్యం అందరికీ రాదని, సేవచేసే అవకాశం వచ్చిన శ్రీవారి సేవకులకు ధన్యవాదాలు తెలిపారు. రథసప్తమి సందర్భంగా శ్రీవారి భక్తులకు విశేష సేవలు అందించిన సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విధి నిర్వహణలో ఎదైనా ఇబ్బందులు ఎదురైవుంటే మరచిపోయి సంతోషంగా సొంత గ్రామాలకు చేరుకోవాలని కోరారు. ఏడాదికి మూడు నాలుగు సార్లు తిరుమల వచ్చి శ్రీవారి దర్శనం దొరక్క అఖిలాండం వద్ద టెంకాయ కొట్టి వెళ్లిన రోజులు ఉన్నాయని, స్వామి వారి అనుగ్రహంతో టీటీడీ ఛైర్మన్‌గా భక్తులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. టీటీడీ ఛైర్మన్‌గా పదవి వచ్చినా తాను ఒక సేవకుడినేనని సేవకుల ముందు మాట్లాడారు. రథసప్తమి రోజున అహర్నిశలు శ్రమించి సేవలు అందించిన వారి ముందు మాట్లాడం చాలా సంతోషంగా ఉందంటూ ఆనంద భాష్పాలతో మాట్లాడారు. శ్రీవారి సేవ చేసే అవకాశం మరింత మందికి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం శ్రీవారి ఆలయంలో పని చేసేందుకు డిప్ సిస్టమ్ బటన్ నొక్కి ఆన్ లైన్‌లో 520 మందికి సేవ చేసేలా ఆటోమేటిక్ అలాట్మెంట్ చేశారు. శ్రీవారి సేవాసదన్‌లో సమావేశం ముగిశాక టీటీడీ ఛైర్మన్‌ను ముఖ్య ప్రజా సంబంధాల అధికారి డా.టి.రవి శాలువాతో సన్మానించి, శ్రీవారి మొమెంటోను అందజేశారు. అంతకు ముందు శ్రీవారి సేవా సదన్ ప్రారంభం నుంచి నేటి వరకు శ్రీవారి సేవ పురోగతిని ఛైర్మన్ కు సీపీఆర్వో నివేదించారు. టిటిడి ఛైర్మన్ మాట్లాడటానికి ముందు రథసప్తమి రోజున భక్తులకు అందించిన సేవలను బెంగుళూరు, సిద్దిపేట, నల్గొండ, ప్రకాశం, లండన్ నుంచి వచ్చిన శ్రీవారి సేవకులు ఛైర్మన్‌కు వివరించారు. బెంగళూరు నుండి వచ్చిన భక్తుడు మాట్లాడుతూ శ్రీవారి సేవ చేసే అవకాశం రావడం మహాభాగ్యమన్నారు. చక్రస్నానం చూడాలని ఎన్నో రోజుల కల అని ఈ అవకాశం రథసప్తమి రోజున వచ్చిందన్నారు. సిద్దిపేట నుంచి వచ్చిన సౌమ్య మాట్లాడుతూ, శ్రీవారి సేవ సందర్భంగా ఇక్కడ నేర్చుకున్న భక్తి, ఓర్పు, సేవను సొంత ఇంటికో, గ్రామానికో అన్వయించుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు. తెర ముందు, వెనుక ఎందరో కృషి మూలంగా రథసప్తమి రోజున భక్తులకు ధైర్యంగా సేవలు అందించామన్నారు. లండన్ నుంచి వచ్చిన సేవకురాలు రీటా మాట్లాడుతూ చివరి భక్తుడి వరకు స్వామి వారి దర్శనం, అన్న ప్రసాదాలు, తాగునీరు అందించడం, పరిశుభ్రం గా టీటీడీలో చూశానన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



# సీనియర్ జర్నలిస్టులు రవి, నాగరాజులను పరామర్శించిన మాజీ జడ్పిటిసి దంపతులు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రభ దినపత్రిక తిరుపతి జిల్లా బ్రాంచ్ మేనేజర్ అద్దూరు రవి,వార్తా దినపత్రిక నాయుడుపేట ఆర్సీ ఇన్చార్జి అద్దూరు నాగరాజు సీనియర్ జర్నలిస్టులను చిట్టమూరు మాజీ జడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దవ్వూరు చిట్టిరెడ్డిలు బుధవారం పరామర్శించారు. అద్దూరు బ్రదర్స్ తల్లి అద్దూరు రమణమ్మ (80) మంగళవారం మధ్యాహ్నం మృతి చెందారు. బుధవారం చిట్టమూరు మండలం దరఖాస్తులో రమణమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ జడ్పిటీసీ దంపతులు సీనియర్ జర్నలిస్టులు రవి,నాగరాజులను పరామర్శించారు.వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలన్నారు.స్వర్ణ కెరటాలు దిన పత్రిక ఎడిటర్ నాగలాపురం వెంకటరమణయ్య,అంపల్లి మురళి,పలువురు పాత్రికేయులు రమణమ్మ భౌతికయాన్ని సందర్శించి మృతికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలి




**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిదర్ గుప్త మాట్లాడుతూ.... కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి లేబర్ కోడ్స్ ను అమలు చేసే దానికోసం 2019 లో వేతనాలు కోడ్, 2020లో పారిశ్రామిక సంబంధాలు కోడ్ సామాజిక భద్రత కోడ్ వృత్తి భద్రత ఆరోగ్యం నేచర్ అఫ్ వర్క్ కోడ్ తీసుకొచ్చింది.కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించిన కార్మిక హక్కుల్ని కాలు రాసే దానికోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ ని అమలు చేయాలని కార్పొరేట్ సంస్థలకి ఊడిగం చేయటం కోసం ఈ లేబర్ కోడ్స్ ని అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం కార్మికుల హక్కులను కాల రాయడం తప్ప మరొకటి కాదని తీవ్రంగా అభ్యంతర వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ కార్మికులు లక్ష్మయ్య, జానకి రాముడు,రవి, సంజయ్ శర్మ,కార్యదర్శి రమేష్,రాజేష్, మురుగేష్, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ లకు సబ్సిడీపై లోన్ దరఖాస్తు స్వీకరణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న మైనారిటీ సబ్సిడీ లోన్లు మంజూరుకు అర్హులయిన వారు దరఖాస్తు చేసుకొనవలసినదిగా యం పిడిఓ, చంద్రమౌళి ప్రకటన తెలిపారు. మైనారిటీలు (ముస్లిం, సిక్కు, బుద్దిస్టు, జైన్, పార్శిలు) సం. ఆదాయము – ఒక లక్షా యాభై వేలు రుపాయలు మించరాదు. వయస్సు – 21 – 55 ఉండాలన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## స్టూడెంట్‌ని ఆదుకున్న బ్రహ్మర్షి స్కూల్ యాజమాన్యం



**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని బ్రహ్మశ్రీ స్కూల్లో టెన్త్ పూర్తిచేసిన ఇంటర్మీడియట్ చదువుతున్న కీర్తనారెడ్డికి రెండు కిడ్నీలు ఇన్ఫెక్షన్ అవడంతో బ్రహ్మర్షి స్కూల్ యాజమాన్యం50 వేల రూపాయలు సహాయార్థం అందించారు.బ్రహ్మర్షి స్కూల్ యాజమాన్యానికి కీర్తన రెడ్డి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

## బి యన్ కండ్రిగ భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ సేవలు



**బుచ్చినాయుడుకండ్రిగ మేజర్‌న్యూస్:** నూతన ఫిజియో థెరపీ డాక్టర్ సి విజయ్ కుమార్ ఆధ్వర్యంలోబియన్ కండ్రిగ మండలంలో ప్రత్యేక అవసరాల పిల్లలు భవిత కేంద్రంలో ఉచిత ఫిజియో థెరపీ సేవలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న దివ్యా%శీ%గుల పిల్లలందరూ ఫిజియోథెరపీ చేసుకోవాలని,దీని ద్వారా అంగవైకల్యాన్ని దూరం చేయవచ్చునని పేర్కొన్నారు. బయట హాస్పిటల్లో ఈ సేవలు వేల రూపాయలు ఖర్చుతో కూడుకున్నవి,ప్రభుత్వం ఈ సేవలను భవిత కేంద్రంలో ఉచితంగా అందిస్తుందని తెలిపారు.పిల్లలు యొక్క తల్లి తండ్రులు తప్పనిసరిగా క్రమం తప్పకుండా భవిత కేంద్రానికి తీసుకుని వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐ ఈ ఆర్ టి ఉపాధ్యాయులు అయ్యప్ప రెడ్డి,నయోమి,పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ వాసు ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి.సంజీవయ్య



**నాయుడుపేట,మేజర్ న్యూస్:** గత కొద్దిరోజులుగా ఆరోగ్య సమస్యతో పాత్రికేయులు వాసు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విలేఖరి వాసు నివాసానికి వెళ్లి పరామర్శించారు. వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకొని త్వరగా కోలుకోవాలని అన్నారు. జర్నలిస్ట్ వాసు కు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.ఆయన వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి,తదితరులు ఉన్నారు.

# మఠం మాజీ దళిత సర్పంచిపై పెత్తందార్ల దాడి

**– పెత్తందార్ల అరెస్టుకు కేవీపీఎస్ డిమాండ్**



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** సత్యవేడు నియోజకవర్గంలో కేవీబీపురం మండలం అంజూరు పాలెం కులదురహంకార ఘటన మరువక ముందే తాజాగా మరో ఘటన ఆ మండలంలో వెలుగు చూసింది. తమపై అధికారులకు ఫిర్యాదు చేశాడనే అక్కస్సుతో మఠం పంచాయతీ మాజీ దళిత సర్పంచిపై పెత్తందారులు బుధవారం దాడికి దిగారు. ఈ దాడిలో మాజీ సర్పంచి వెంకటయ్యతో పాటు ఆయన భార్య పెంచలమ్మలకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కేవీబీపురం మండలం మఠం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కలపాటి వెంకటయ్యకు ఎంఏ రాజులకండ్రిగ రెవెన్యూలోని సర్వే నెంబర్ 428/2లో 1.39 ఎకరాల ప్రభుత్వ దరఖాస్తు భూమి ఉంది. ఆ భూమిపై తన తల్లి పెంచలమ్మకు పట్టా కూడా ఉంది. అయితే ఆ పొలానికి పక్కనే ఉన్న గల్లా సుదర్శన్ కుటుంబంతో వెంకటయ్యకు భూ వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన దాడి ఘటనలో గల్లా సుదర్శన్ కుటుంబంపై అట్రాసిటీ కేసు కూడా నడుస్తోంది. అయినా సుదర్శన్ కుటుంబం వెంకటయ్య కుటుంబాన్ని భూమిలోకి అడుగు పెట్టకుండా అడ్డుకుంటుండంతో చివరకు కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ కూడా తెచ్చుకున్నారు. అయినా సుదర్శన్ కుటుంబం వెంకటయ్యను అడుగడుగునా అడ్డుకుంటుండడంతో ఈనెల 4వ తేదీన వెంకటయ్య సిపిఎం నాయకులతో కలిసి కేవీబీపురం తహాశీల్దారుకు సుదర్శన్ కుటుంబంపై ఫిర్యాదు చేశారు. ఇది మనసులో పెట్టుకున్న సుదర్శన్ కుటుంబం బుధవారం ఉదయం పొలం వద్దకు వచ్చిన వెంకటయ్య దంపతులను కులం పేరుతో దూషించి దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేవీబీపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**పెత్తందార్లను అరెస్టు చెయ్యాలి:కేవీపీఎస్**

పెత్తందార్ల దాడిలో గాయపడి స్థానిక శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మఠం మాజీ సర్పంచ్ వెంకటయ్య దంపతులను శ్రీకాళహస్తి ప్రాంత కెవిపిఎస్ నాయకులు పరామర్శించారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఇది ముమ్మాటికీ కుల దురహంకార ఘటనేనని ఉద్ఘాటించారు. బాధ్యులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య, గెడి వేణు, వెంకటేష్, ఎస్ఎఫ్ఐ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలి

**పన్నులు సకాలంలో వసూలు చేయండి - కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ప్రజల నుండి వచ్చే వినతులను వారు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో వివిధ విభాగాల అధికారులతో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక, రోడ్ల మరమ్మతులు,



పన్నుల వసూళ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, పారిశుద్ధ్యం, అంధికారిక నియమాలు తదితర అంశాలపై సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలా నుండి వచ్చే వినతులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని అన్నారు. ఇందుకోసం పారిశుద్ధి విభాగ అధికారులు, సిబ్బంది ఓ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. రోడ్లపై గుంతలు లేకుండా పూడ్చాలని, మురుగునీటి కాలువలు మరమ్మత్తులు చేయాలని, అవసరమైన చోట సి.సి.రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో అనధికారిక నిర్మాణాలు జరగకుండా, ఎక్కడ పడితే అక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా చూడాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. మహాపాత్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, డి.ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీని కలిసిన నగరి సిపిఐ బృందం



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి డీఎస్పీని నగరి సిపిఐ బృందం కలవడం జరిగింది. ఈ సందర్భం గా నగరి జరిగిన కొన్ని సమస్యలను పరిష్కరించాలని డిఎస్పి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈరోజు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. కానీ ఈరోజు కుసశ్రీ నదిలో ఇసుకను విచ్చలవిడిగా రోజుకు వందల ట్రాక్టర్లు ఇసుక తీస్తున్నారు కానీ ఇస్తే ఎక్కడికి వెళ్తా ఉంది ఎవరికి చేరుస్తున్నారని ప్రభుత్వ అధికారులకు దానిపైన అజమాయిషి లేదు. బుధవారం ట్రాక్టర్ రాత్రి సమ యంలో కూడా విచ్చలవిడిగా ఇసుక తోలుతున్నారు. గతంలో మండలంలో ముడిపల్లి దగ్గర డంపింగ్ యార్డ్ ను పోలీస్ అధికారులు సీజ్ చేశారు అదేవిధంగా విజయపురం మండలంలో నారపరాజు కండ్రిగ దగ్గర పోలీస్ అధికారులు సీజ్ చేశారు. ఇసుక పక్క రాష్ట్రాలకు వెళ్లకుండా ఇసుక తోలడానికి ఒక టైం ఉదయం 8 నుంచి సాయంత్రం 4:00 వరకు మాత్రమే ఇసుకతోలుకోవడానికి అవకాశం కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు. ఇసుక తోలడం పైన కూడా ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ ఉండే విధంగా చూడాలని అప్పుడు ఇసుక అక్రమంగా పక్క రాష్ట్రాలకు పోయే ఇసుకను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ విధంగా చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరడం జరిగింది. అనంతరం ట్రాఫిక్ సమస్యలు సందర్భంగా ఉదయం 7:30 నుంచి 9:30 వరకు సాయంత్రం మూడున్నర నుంచి నాలుగున్నర వరకు స్కూల్ పిల్లలు ఉద్యోగస్తులు వాళ్లు పనులకు ఇబ్బంది లేకుండా ఆ టైంలో ఇసుక ట్రాక్టర్లని టిప్పర్లను నిషేధించాలని గతంలో ఆ విధంగా అధికారులు చేశారని డిఎస్పి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయాలు పైన డిఎస్పి గారు సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా మా దృష్టికి వచ్చిన సమస్యల పైన అందరితో కలిసి మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నగిరి డిఎస్పిగారు సానుకూలం గా స్పందించినందుకు నగరి సిపిఐ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య సిపిఐ పట్టణ కార్యదర్శ వేలన్ నాయకులు భాషా శేఖర్ నాగరాజు శిరావద్దీన్ సత్తార్ పాల్గొన్నారు.

## గ్రామసభల్లోని వినతుల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

**పెనుమూరు మేజర్ న్యూస్:** మండలంలో జరిగిన గ్రామసభలు, రెవెన్యూ సభల్లో ప్రజల నుండి వచ్చిన వినతుల తక్షణమే పరిష్కరించాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశి అన్నారు. బుధవారం పెనుమూరు లోని ఎంపీడీవో కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో సమస్యల విలువ ఎక్కువగా ఉన్నాయని వాటి పరిష్కారణ కై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా మండలంలో జరిగిన గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన వినతుల సకాలంలో పరిష్కరించాలన్నారు. అర్జీల పురోగతిని రివ్యూ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ, రెవెన్యూ సదస్సులో339 అర్జీలు వచ్చాయని తెలిపారు. మండలంలో భూ సమస్యలపై కార్యాలయం వస్తున్న వినతులను స్వీకరించి వారి కి పరిష్కారానికి చేపట్టేందుకు కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.